# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## మహబూబ్‌నగర్

## నారాయణపేట

శుక్రవారం 27 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 27, 2023

MAHABUBNAGAR NARAYANPET

పేజీలు PAGES : 12


‘కేసీఆర్ నీకు దమ్ముందా..? గాంధీ బొమ్మకాడికి వస్తావా? అంటడొకడు.. కొడంగల్‌కు రా.. అంటాడింకొకడు.. నా ముందున్న ఈ ప్రజలే నా దమ్ము.. ఎన్నికలు వస్తుంటయి.. పోతుంటయి.. ప్రజలు గెలిచే పరిస్థితి రావాలి.. మీకు దండం పెట్టి చెబుతున్నా.. ఇప్పుడు మీరు పోరాటం చేయాలి.. నాడు తెలంగాణ కోసం ఒక్కడ్నే వెళ్లా.. ఉద్యమంలో నిజాయితీ, దమ్ము ఉండడంతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాం.. కానీ గతంలో ఎవరు ఏ చేతికిందున్నడో తెలుసు.. ఇయ్యాల లేచినోడు, లెవ్వలేనోడు సైతం మాట్లాడుతుండ్రు.. రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టించాం.. సంక్షేమ సౌరభాలు పూయించాం.. తలసరి ఆదాయంలో దేశంలోనే ముందున్నాం.. గతంలో 60 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి ఉంటే నేడు 3 కోట్ల టన్నులకు చేరి రాష్ట్రం అన్నపూర్ణగా అవతరించింది.. ప్రజలు నిజానిజాలు గుర్తించాలి’.. – సీఎం కేసీఆర్



# జయహో..

- ప్రజా ఆశీర్వాద సభలు సక్సెస్
- గులాబీ బాస్‌ను ఆశీర్వదించిన జనం
- పులకించిన అచ్చంపేట, వనపర్తి
- ఎండను సైతం లెక్కచేయకుండా..
- లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు
- ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న ప్రజలు
- ముఖ్యమంత్రి కేసీఆర్ స్పీచ్‌కు జేజేలు
- ఫుల్ జోష్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులు

అభిమానం ఉవ్వెత్తున ఎగిసింది.. జన ప్రవాహం కదిలింది.. లక్షలాదిగా తరలిరాగా.. జన సునామీని తలపించింది.. యువత కేరింతలు.. బీఆర్‌ఎస్ శ్రేణుల కోలాహలంతో సభాప్రాంగణాలు దద్దరిల్లాయి.. గుండెల నిండా గులాబీ జెండాతో ఉత్సాహం వెల్లువైంది.. గులాబీ బాస్ ప్రజా ఆశీర్వాద సభలతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నయా జోష్ నిండింది.. జై కేసీఆర్.. జైజై కేసీఆర్ నినాదాలతో సభా ప్రాంగణాలు హోరెత్తాయి. దారులన్నీ కేసీఆర్ సభకే.. అన్నట్లుగా వాహనాలు బారులుదీరాయి. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తలతో జనసంద్రాన్ని తలపించాయి.. ప్రగతి ప్రదాత కేసీఆర్‌ను చూసేందుకు మిట్టమధ్యాహ్నం మండుటెండను సైతం లెక్కచేయకుండా రెండు గంటలు ఎదురుచూశారు.. అధినేత ప్రసంగానికి ఈలలు, హర్షధ్వానాలతో హోరెత్తించారు.. ఆయనను చూసేందుకు జనం ఎగబడ్డారు.. సెల్ఫీలు.. వీడియోలను ఫోన్లలో చిత్రీకరించారు. గురువారం అచ్చంపేట, వనపర్తిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలకు ఉప్పెనలా జనం తరలివచ్చారు.. తొమ్మిదిన్నరేండ్లలో ప్రభుత్వం చేసిన ప్రగతి, సంక్షేమ పాలన వివరించిన తీరు ఆద్యంతం ఆకట్టుకోగా.. జనం జై కొట్టారు.. సబ్బండ వర్గాల ఆశీర్వాదం లభించగా.. గులాబీ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొన్నది.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*





మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న విప్ గువ్వల బాలరాజు

లోపలి పేజీల్లో..



వనపర్తి ప్రజాఆశీర్వాద సభకు భారీగా హాజరైన బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు

## పూలపొదరిల్లు.. పాలమూరు

- సాగునీరు పారించి సస్యశ్యామలం చేశాం
- వలసల వనపర్తిని వరిపంటలకు కేరాఫ్‌గా మార్చాం
- ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను కడుపునిండా ఆదరించాలి
- గంజి కేంద్రాలు పెడ్తామంటే గుంజి కొడుతాం
- కాంగ్రెసోళ్ల లాగా అబద్ధాలు చెప్పం.. చేసి చూపిస్తాం
- అచ్చంపేట, వనపర్తిలో ముఖ్యమంత్రి కేసీఆర్
- వలసలను పారదోలాం : మంత్రి నిరంజన్‌రెడ్డి
- అచ్చంపేటతో సాగునీరు పారిస్తాం : విప్ గువ్వల

8

## మోసపూరిత నాయకులతో జాగ్రత్త

- 34 రోజులు తిరుగుతారు.. ఆ తరువాత ఫోన్ బంద్ చేసుకుంటారు
- కర్ణాటకలో హామీలు అమలు చేయకపోవడంతో రైతుల ఆందోళన
- పనిచేసేవారికి అండగా నిలబడాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

3



ఎదిరలో ప్రచారానికి వెళ్లిన మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కరచాలనం చేస్తున్న యువకులు